# ప్రెస్ నోట్

**లోక్ సభ ఎన్నికలకు పటిష్ట భద్రత**
**ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం": సీపీ తరుణ్ జోషి ఐపీఎస్**
**లోక్ సభ ఎన్నికల భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపిలు మరియు ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కమిషనర్**

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపడుతున్న భద్రత ఏర్పాట్లను మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీ లు, ఏసిపి మరియు ఇతర అధికారులతో నాగోల్ శ్రేయ ఇంజనీర్ కాలేజీలో సమీక్ష నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే లోక్ సభ నియోజకవర్గాలలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ గారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని స్థాయిల రాచకొండ సిబ్బంది సమాయత్తం అయి ఉన్నారని చెప్పారు. మల్కాజిగిరి, హైదరాబాద్, చేవెళ్ల, భువనగిరి, నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గాల నుంచి రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాలు మరియు మండలాల వారీగా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాచకొండ పరిధిలో పలు జిల్లా సరిహద్దులు మరియు ఇతర ప్రధాన రహదారి మార్గాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద ఇప్పటికే పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని చెక్ పోస్టుల వద్ద బారికేడ్లు, టెంట్లు, కుర్చీలు, లైటింగ్ వ్యవస్థ, సమాచార సాధనాలు, సీసీ కెమెరాల వంటి వాటిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాచకొండ పోలీసు సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ రక్షణ బృందాలు కూడా చెక్ పోస్టుల వద్ద తగిన సంఖ్యలో బందోబస్తు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ సూచించారు.

అదికారులు క్రమం తప్పకుండా చెక్ పోస్టుల వద్ద ఉన్న భద్రతా ఏర్పాట్లను, మరియు సిబ్బందిని తనిఖీ చేస్తున్నట్లు, ఆయా జోన్లు మరియు డివిజన్ల వారీగా ఉన్నతాదికారులు అకస్మాత్తు తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు, తనిఖీల్లో పాటించ వలసిన విధానాలను, చట్టపరమైన నిబంధనలను సిబ్బందికి అవగాహన కల్పిస్తున్నట్లు పెర్కొన్నారు. పరిమితికి మించిన నగదు మరియు ఇతర వస్తువుల వంటి వాటిని సీజ్ చేసే క్రమంలో డీసీపీ మరియు అదనపు డీసీపీ స్థాయి అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చెక్ పోస్టుల తనిఖీ సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

ఎన్నికల నిబంధనలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు మరియు సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తుల మీద నిఘా వేసి ఉంచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాల గుర్తింపు పట్ల స్పష్టతతో ఉండాలని, ఎన్నికల నిర్వహణ పరికరాలు తీసుకెళ్ళే రూట్ చెక్ చేసుకోవాలని పేర్కొన్నారు. గత ఎలక్షన్స్ సమయంలో సమస్యలు సృష్టించిన వారిపై పూర్తి నిఘా ఉంచాలని, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్నవారిని బైండోవర్ చేయాలని తెలిపారు. ఎన్నికల సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టించే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు వైరల్ చేసే విషయాలు, చిన్న విషయాలైన ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, సిబ్బంది ఎల్లప్పుడూ అలర్ట్ గా ఉండేలా చూడాలని, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ అట్టి గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు.

ఈ సమావేశంలో యాదాద్రి డీసీపీ రాజేశ్ చంద్ర ఐపిఎస్, మల్కాజిగిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ సైబర్ క్రైమ్ చంద్ర మోహన్, DCP traffic మనోహర్, శి టీం డిసిపి ఉష విశ్వనాథ్, డిసిపి sot మురళీధర్, అదనపు డీసీపీలు నరసింహారెడ్డి, శ్రీనివాస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.






GENERAL ELECTIONS
PREPAREDNESS


GENERAL ELECTIONS
PREPAREDNESS
Date : 26.04.2024
Dr. TARUN JOSHI, IPS.,
Commissioner of Police

